www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 3 డిసెంబర్ 2023
5
వైఎస్ఆర్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిటెక్ రవి

జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

- టిడిపి మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి

ప్రజాశక్తి - కడప అర్బన్

తనను పోలీసులతో కిడ్నాప్ చేయించి స్థాయిని ముఖ్యమంత్రి వై .ఎస్ జగన్మోహన్ రెడ్డి తన స్థాయిని దిగజార్చుకున్నారని, ఆయనకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబతారని టిడిపి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి(బీటెక్ రవి) పేర్కొన్నారు. ద్వారకా నగర్‌లోని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్‌పి షరీఫ్ తనను అందుబాటులో లేరని చెప్పడం పచ్చి అబద్దాలని పేర్కొన్నారు. సిఐ అశోక్ రెడ్డి తనను ఏమీ చేయకుండా వల్లూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చారని ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి సాక్షిగా చెబితే, తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. తనను పోలీసులు కిడ్నాప్ చేస్తే ఎస్‌పికి ఎంతమంది ఫోన్ చేసినా ఆయన స్పందించలేదన్నారు. ఆఫీసియల్ ఎస్‌పిగా అశోక్ రెడ్డి వ్యవహరిస్తుంటే, టెక్నికల్ ఎస్‌పిగా సిద్ధార్థ కౌశల్ విధులు నిర్వహిస్తున్నారని తప్పుబట్టారు. తనను ఏదో ఒకటి చేయాలని పోలీసులు కిడ్నాప్ చేశారని, ఈ విషయం బయటికి పొక్కడంతో రాత్రి 11:30 కి వల్లూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసు నమోదు చేశారని తెలిపారు. పోలీసులే కిడ్నాప్ చేసి ప్రయివేట్ వ్యక్తులకు తనను అప్పగిస్తే, మెడపై గన్ పెట్టి రకరకాల ప్రశ్నలు వేశారని చెప్పారు. సి.ఎం.రమేష్ చెప్పింది పచ్చి నిజమన్నారు. వ్యక్తిగతంగా పోలీసులు విధులు నిర్వహిస్తే.. ప్రయివేట్ కేసులు వేసి పాతాళంలో ఉన్నా వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పులివెందులలో చిన్న కార్యాలయం తాము కట్టుకుంటే ఓర్వలేని మనస్తత్వం జగన్‌దిఅన్నారు.

గండికోటలో అక్రమ కట్టడాలు తొలగింపు

భారీగా మోహరించిన పోలీసులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన గండి కోటలో అక్రమ కట్టడాలను రెవెన్యూ అధి కారులు పోలీసుల సహకారంతో తొలగించారు. శనివారం ఉదయం నుంచే గండికోట ముఖ ద్వారం వద్ద నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించారు. ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు అక్రమ కట్టడాలను తొలగిస్తున్నామని రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారు. అక్రమ కట్ట డాలను జెసిబిల ద్వారా తొలగించారు. తాము పర్యాటక ప్రాంతంలో పొట్టకూటి కోసం చిన్న కొట్లు ఏర్పాటు చేసుకుంటే వాటిని తొలగించే అధి కారులకు గండికోటలో ఆక్రమణకు గురైన భూ ములు కన్పించడం లేదా, వాటిని తొల గించాలి కదా అని ప్రశ్నిస్తున్నారు. గూడెం చెరువు, రాజీవ్ నగర్ కాలనీ, అంబవరం, జగనన్న కాలనీ, మరిముఖ్యంగా జమ్మలమడుగు పట్టణం పెద్దపసుపుల రహదారిలోని మున్సిపాల్టీ స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లు వేసి అమ్ము కుంటున్నారని, వీటిపై రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకే రెవెన్యూ శాఖ : ఆర్‌డిఒ

ప్రభుత్వ భూములు కాపాడేందుకే రెవెన్యూ శాఖ ఉందని జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి జి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం విలేకరులతో మాట్లాడారు. గండి కోట ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందన్నారు. పర్యాటక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సయుక్తంగా అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఈనేపథ్యంలో స్థానికులు పర్యాటక కేంద్రానికి ఇచ్చిన భూములను తెలిసో తెలియకో ఆక్రమించి కట్టడాలు నిర్మించడం సరైంది కాదని ఇదివరకే కట్టడాలు నిర్మించిన వాటిని సంబంధిత పోలీస్ శాఖతో కలిసి రెవెన్యూ అధికారులు తొలగించారని చెప్పారు. ఎమ్మెల్యే ప్రభావంతో తొలగించామనే ఆరోపణలో వాస్తవం లేదన్నారు. భవిష్యత్తులో గండికోట ప్రాంతాన్ని ఎవరూ ఆక్రమించినా ఇదేవిధంగా తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

జెసిబితో అక్రమ కట్టడాలు తొలగిస్తున్న అధికారులు

కట్టడాల తొలగింపులో ఎమ్మెల్యే పాత్ర లేదు : వైసిపి

జమ్మలమడుగు : గండికోట అక్రమ కట్టడాల తొలగింపులో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జోక్యం ఉందని గ్రామ సర్పంచ్ గురు ఈశ్వర్ ఆరోపించడం తగదని గండికోట వైసిపి సీనియర్ నాయకులు శివకృష్ణ అన్నారు. శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రాంతమైన గండికోటలో సర్పంచ్ అక్రమంగా నిర్మించిన కట్టడాలను అధికారులు కూల్చారన్నారు దీంతో స్పంచ్ ఎమ్మెల్యేపై ఆరోపణ చేశారన్నారు. గతంలో అప్పటి తహశీల్దార్ పేదలకు పట్టాలు మంజూరు చేశారని, గండికోట గ్రామంలో సర్వే నంబర్ 99లో పంచాయతీ కార్యాలయం పక్కన దాదాపు 15సెంట్ల స్థలాన్ని బడికి, గుడికి కేటాయించారని, ఆ స్థలాన్ని సర్పంచ్ ఈశ్వర్ కబ్జా చేశారని చెప్పారు. స్థానికులు ఫిర్యాదు మేరకు కబ్జా స్థలంలో వెలసిన అక్రమ కట్టడాలను రెవెన్యూ అధికారులు తొలగించారని శివకృష్ణ పేర్కొన్నారు. దీంతో సర్పంచి ఈశ్వర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఆరోపణలకు దిగారన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి : అఖిలపక్షం

జెసికి వినతి పత్రం అందజేస్తున్న అఖిల పక్ష నాయకులు

ప్రజాశక్తి - కడప

యాకూబ్ సాహెబ్ మసీద్ శ్మశానానికి సంబంధించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వివిధ రాజకీయ పార్టీలు-ప్రజా సంఘాలతో ఏర్పడిన 'అఖిలపక్ష కమిటీ' ఆధ్వర్యంలో శనివారం జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ కడప నగరం రోడ్ల విస్తరణ పేరుతో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తామెవ్వరూ వ్యతిరేకలం కాదని పేర్కొన్నారు. ముస్లిముల మత విశ్వాసాల ప్రకారం శ్మశానం చాలా పవిత్రమైందని అన్నారు. రోడ్ల విస్తరణలో భాగంగా సమాధులు ఉన్నటువంటి శ్మశాన స్థలాన్ని 12 నుంచి 15 అడుగుల మేర స్వాధీనం చేసుకోవడానికి వ్యతిరేకిస్తూ అధికారులకు, మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ బాషా కు విజ్ఞప్తి చేశామన్నారు. చర్చలు జరిపి అందరి ఆమోదం మేరకు నిర్ణయం తీసుకుంటామని, మున్సిపల్ అధికారులు విస్తరణలో భాగంగా ఎవరికి తెలుపకుండా జెసిబి లతో మసీదుకు సంబంధించిన కొంత భాగాన్ని ధ్వంసం చేశారన్నారు. శ్మశానానికి సంబంధించిన ప్రహరీ కూడా ధ్వంసం చేస్తారని, ముస్లిములు ఈ విషయమై నిరసన తెలిపారని అన్నారు. ఈ విషయమై వన్ టౌన్, టూ టౌన్, తాలూకా పోలీస్ వారు ముందస్తు అరెస్టులు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వివిధ నేరాలు చేసినట్లుగా వివిధ సెక్షన్లను(445/2023, 46/2024) పెట్టి 27 మందిపై రెండు ఎఫ్ఐఆర్ నమోదు చేసి అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. తక్షణం వీరిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎ సత్తార్, టిడిపి నాయకులు లక్ష్మి రెడ్డి, అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సిఆర్‌వి ప్రసాద్, సిపిఎం నాయకులు రామ్మోహన్, సిపిఐ నాయకులు వెంకట శివ, బిఎస్‌పి నాయకులు గుర్రప్ప, డిఎంకె సుబ్బరాయుడు ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న స్వర్ణప్రసాద్

ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన అవసరమని పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో 'శాశ్వత లోక్ అదాలత్' ఆధ్వర్యంలో ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం కల్గిన వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశంతో ఏర్పాటు చేశామని తెలిపారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో కానీ, 8639684279, 99637 31698లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ ఆర్. వీర సుదర్శనరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, లెక్చరర్లు, సిబ్బంది, లోక్ అదాలత్ సభ్యులు ఎం. వి సుబ్బారెడ్డి, ఎం. ఆదినారాయణ, పాల్గొన్నారు.

ఉర్దూ జూనియర్ కళాశాలను మంజూరు చేయాలి : ఆవాజ్

బద్వేలు : పట్టణంలో ఉర్దూ కళాశాలను మంజూరు చేయాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, బద్వేల్ పట్టణ అధ్యక్షులు సత్తార్ డిమాండ్ చేశారు. స్థానిక ఆవాజ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లో సుమారు మూడు లక్షల జనాభా కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలుగా పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు 11,12 తరగతులు విద్యాభ్యాసం చేయాలంటే కడప , ప్రొద్దుటూరు , దూర ప్రాంతాలకి వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. కొందరు తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత లేక చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని, ఉర్దూ పాఠశాలలో 200 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, మూడు సంవత్సరాల నుంచి బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని అధికారులు , ప్రజా ప్రతినిధులకు అనేక దఫాలుగా వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు మస్తాన్, దావూద్, ఖాజా గౌస్ , రసూల్, మౌలాలి, సందాని పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి : ఆర్‌డిఒ

అట్లూరు : విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణంచాలని ఆర్‌డిఒ వెంకటరణ పేర్కొన్నారు. స్థానిక అట్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం పోలింగ్ బూతుల పరిశీలనకు విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన ఐదుగురు క్రీడాకారులను అభినందించారు. మరికొన్ని క్రీడల్లో పాల్గొని దేశానికి ప్రాతినిధ్యం వహించేలా కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు అందుబాటులో ఉండేలా త్వరలో బద్వేల్ పట్టణంలో స్టేడియం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశ్వర్థ రెడ్డి, విద్యాధర్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

కడప : పిల్లల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు వహించాలని సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ ఆదేశించారు. శనివారం ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాలను సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలకు అందుకున్న వసతి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. వంటశాలను, వసతి గదులను, రిజిస్టర్లను పరిశీలించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. జువైనల్ జస్టిస్ చట్టం, న్యాయ సహాయం, రక్షణ సంబంధ వ్యవస్థ, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పి.మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. మనోహర్, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ వీరయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ దేవరాజ్, కేసు వర్కర్ సుదర్శన్ రెడ్డి, వైద్యాధికారి లక్ష్మి, పిల్లలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ రేషన్ అందించాలి

వల్లూరు : ప్రతి ఇంటికీ రేషన్ బియ్యం అందేలా చూడాలని మండల రెవెన్యూ అధికారులను జాయింట్ కలెక్టర్ గణేష్ ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని గోటూరు గ్రామంలో రేషన్ పంపిణీ వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికీ రేషన్ అందుతున్నాయా లేదా అడిగి ప్రజలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గణేష్ మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి పేద ప్రజలకు రేషన్ బియ్యం అందరూ బాలలో ఉంది అందించాలన్నారు. ప్రతి ఇంటికి రేషన్ బియ్యం తప్పక రావడం రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బేకరీ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప

సమావేశంలో మాట్లాడుతున్న పాలగిరి శివ

నాణ్యత ప్రమాణాలు పాటించని స్వీట్స్ బేకరీ షాప్‌పై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆహార పదార్థాల తయారీలో ఉత్పత్తిదారులు కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని పేర్కొన్నారు. ఎర్రముక్కపల్లెలోని స్వీట్స్ బేకరీ షాపులో దుర్గాసన స్వీట్స్, బన్నులు విక్రయిస్తున్నారన్నారు. ప్రజలు వాటిని కొనుగోలు చేసి అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందన్నారు. తక్షణమే వీటిపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ చేపట్టి, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి షాపులపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విలేకరుల సమావేశంలో మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య, రాజంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల్ పాల్గొన్నారు.

చేనేత, హస్త కళలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

చేనేత, హస్తకళల ప్రదర్శన, అమ్మకాలను ప్రోత్సహించాలని కడప మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్ కోరారు. శనివారం టిటిడి కల్యాణ మండపంలో శ్రీ కళాశ్రీ హ్యాండ్ క్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా హస్తకళ చేనేత ప్రదర్శన అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది చేనేత కార్మికులు వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. అటువంటి వారి కళలను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని కోరారు. సొసైటీ సెక్రటరీ వెంకయ్య మాట్లాడుతూ చేనేత వస్త్రాలు, డ్రెస్ మెటీరియల్, బెడ్ షీట్స్, హస్త కళ వస్తువులను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రదర్శన అమ్మకాలు ఈ నెల 17 వరకు కొనసాగుతాయని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలను, హస్త కళలను ప్రోత్సహించాలని కోరారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న మార్కెట్‌యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్

ఎయిడ్స్‌పై అవగాహన

కడప అర్బన్ : ఎయిడ్స్ మహమ్మారిని దేశంలో ఉండకుండా పారదోరసిన బాధ్యత యువత పైన ఉందని నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి మణికంఠ అన్నారు. శనివారం జెబివిఎస్ ధి ప్రెసెర్వేర్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక బాలికల కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డే ని పురస్కరించుకుని అవగాహనా కార్యక్రమం ను ఏర్పాటు చేశారు. ఎయిడ్స్ వ్యాధిని అరికట్టడంలో ఎన్నో విజయాలు సాధించినప్పటికీ ఇంకా అనేకమంది ఈ బారిన పడుతున్నారని చెప్పారు. అలాంటి వారికీ అవహగాహన కలిగించి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని తెలిపారు. ప్రభుత్వ బాలికల కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి యువత ఎయిడ్స్ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఎయిడ్స్ విషయంలో మన భావి తారల భవిష్యత్తు కోసం సిగ్గు పడకుండా దీని బారినుంచి కాపాడబడటానికి ప్రచారం చేయాలని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షకీలా, గోవింద్ రెడ్డి అన్నారు. అనంతరం ప్రపంచ ఎయిడ్స్ డే పై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులు చేతుల మీదగా మెమోంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపకులు అశోక్, స్ప్రెడ్ స్మైల్ వ్యవస్థాపకులు సైలా భాను ఎన్‌ఎస్‌ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ గోవి ందారెడ్డి, వాలంటీర్లు సోలమన్, లక్ష్మీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞా రచయిత 'వానవేల్' : విసి

కడప అర్బన్ : రచయితగా, కవిగా, పాటల స్వరకర్తగా , గాయకుడిగా న్యాయవాదిగా బహుముఖ ప్రజ్ఞ కలిగిన వానవేల్ కె.రవి అని, ఆయన రచనలు సమాజాన్ని చైతన్యం కలిగించేలా ఉన్నాయని వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వై.పి. వెంకటసుబ్బయ్య అన్నారు .యోగి వేమన విశ్వవిద్యాలయం, తమిళ్ కల్చరల్ రీసెర్చ్ సెంటర్ పల్లక్కాడ్, డి.ఎ.వి. కాలేజీ, అజ్మీర్ సహకారంతో 'వానవేల్ కె.రవి రచనల్లో భిన్న దృక్పథాలు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ ముగింపు సభను సురభి సమావేశ మందిరంలో ప్రొఫెసర్ ఎన్.ఈశ్వరరెడ్డి, అజ్మీర్ రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్. లక్ష్మి అయ్యర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగు శాఖ అధిపతి ఆచార్య పార్వతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 116 సదస్సులు వానవేల్ కె రవి రచనల పై నిర్వహించారంటే ఆయన రాసిన పుస్తకాలలో ఉన్న వస్తుఘాడత అర్థం చేసుకోవచ్చున్నారు. రచయిత వానవేల్‌వి స్పందిస్తూ యోగి వేమన విశ్వవిద్యాలయం తన రచనలపై సదస్సు నిర్వహించడం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

కడప సిటీ : పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.వి. సురేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు . శనివారం ఆయన మండలంలోని పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రబీలో సాగుచేసిన పంటల నమోదు ఆవశ్యకతను తెలియజేశారు.. పంట నమోదు చేసుకున్నటువంటి రైతులకు మాత్రమే పంటల బీమా పథకం, నష్టపరిహారం, రుణాలు మంజూరవుతారన్నారు. రబీలో పంటలు సాగు చేసినటువంటి రైతులందరూ బాధ్యతగా తీసుకొని వేసిన ప్రతి పంటను తప్పకుండా వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఇఒలు పావని, మెహరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగా శిఓణ సద్వినియోగం చేసుకోవాలని ఆర్తీహోమ్ అధ్యక్షులు పుచ్చలపల్లి సంధ్య పేర్కొన్నారు. శనివారం ఆర్తీ ఉమెన్స్ సెంటర్‌లో శనివారం నుంచి యోగా శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా మానవునికి చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. యోగా వల్ల కలిగే లాభాలు చాలా వరకు ప్రజలకు తెలియకపోవడంతో పట్టించుకోవడం లేదన్నారు. యోగా సాధనవల్ల ఆరోగ్య సమస్యలు ఉండవని ఒక్కొక్క ఆసనం వల్ల ఒక్కో ప్రయోజనం ఉందన్నారు. సెక్రటరీ బి.దుర్గా కుమారి మాట్లాడుతూ ఈ కేంద్రం ప్రత్యేకంగా మహిళల కోసమే నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఇందులో భాగస్వామ్యమై తమ ఆరోగ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. కేంద్రంలో మహిళలకు యోగాతో పాటు ఉపాధి శిక్షణలు కూడా ఇస్తున్నామని చెప్పారు.యోగా ట్రైనర్ రెడ్డయ్య మాట్లాడుతూ రుషుల కాలం నుంచే యోగా చేస్తున్నారని తెలిపారు. యోగా చేయడం వల్ల రోగాలకు దూరంగా ఉంటారని, ధ్యానం చేయడం వల్ల ఎదురయ్యే సమస్యలను ఎంతో సునాయాసంగా పరిష్కరించుకోగలరన్నారు. కార్యక్రమంలో ఆర్తి స్కూల్ డైరెక్టర్ యం.భాగ్యమ్మ, భద్రమ్మ, నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ మాధవి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

బిసి సెల్ మండల అధ్యక్షులుగా సురేష్

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన టి.సురేష్ కుమార్‌ను బిసి సెల్ మండల అధ్యక్షులుగా నియమించారు. జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఇచ్చారు. ఆయన నియామకంపై మండల జెసిఎస్ కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బిసిలందరూ కలిసికట్టుగా పనిచేస్తే రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవుతారన్నారు. బాధ్యతాయుతంగా అందరం కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు.

వైసిపి అరాచకం దేశాలు దాటింది : టిడిపి

ప్రజాశక్తి- కడప అర్బన్

వైసిపి నేతల అరాచకాలు, దాడులకు అంతులేకుండా పోయిందని, రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఆరాచకాలు చేరడం దుర్మార్గమైన చర్య అని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలపై నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో దాడులు నిత్యకృత్యం అయ్యాయని మండిపడ్డారు. అమెరికాలోని మిసోరి ప్రాంతంలో నరరూప రాక్షసుడు, వైసిపి సోషల్ మీడియా లీగల్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్ రెడ్డి 20 ఏళ్ల యువకుడిని పివిసి పైపులతో రోజూ కొడుతూ వేధింపులకు గురి చేసిన ఘటన వెలుగులోకి రావడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. భవిష్యత్ పై ఎన్నో ఆశలతో అమెరికా వెళ్లిన యువకుడిని వెంకటేశ్వర్లురెడ్డి ఇంట్లో బంధించి చిత్రహింసలకు గురి చేయడం బాధాకరమని వాపోయారు. ఇలాంటి సైకో చర్యల వల్ల దేశ ప్రతిష్ట మంటగలిసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రజలు ఇలాంటి దుర్మార్గులకు బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో టిడిపి మీడియా కో- ర్డినేటర్ జనార్ధన్, బెస్త సాధికారి కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నజీర్, 44వ డివిజన్ ఇంచార్జి ఖాజా పీర్, బెస్త సాధికార కమిటీ సభ్యులు రాము, టిడిపి నాయకులు హుస్సేన్, బాబయ్య పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర ఎవరి కోసం?' : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని డివైఎఫ్ఐగా స్వాగతిస్తున్నామని, ఆడుదాం ఆంధ్ర ఎవరి కోసమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, శివకుమార్ ప్రశ్నించారు. శుక్రవారం డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశ నిర్వహించారు. ప్రభుత్వం క్రీడా మైదానాలు, కోచ్‌లు, పిఇటి పోస్టులు భర్తీ చేయకుండా, సరైన సమగ్రసమాచారం ఇవ్వకుండా కేవలం ప్రచారం కోసం మాత్రమే అన్నారు. యువతను మోసగించేందుకు, నిరుద్యోగ సమస్యను పక్కదారి పట్టించేందుకైతే ఉపయోగం ఉండదన్నారు. ఆడుదాం ఆంధ్రలో పాల్గొనే క్రీడాకారులకు దుస్తులు క్రీడా సామగి రవాణా ఛార్జీలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల ముందు క్రీడాకారుల గురించి గొప్పలు చెప్పిన జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లయినా 80 శాతం మంది క్రీడాకారులకు అందించలేదని ఆరోపించారు. కడప జిల్లాలో ఇప్పటికే ఆడుదాం ఆంధ్ర కోసం యువత రిజిస్ట్రేషన్‌లు చేసుకుంటున్నారని. ఆటలకు సమగ్ర నిర్ణయం రావాలంటే నిపుణులు అయిన వ్యాయమ ఉపా ధ్యాయులే సరైన వారని చెప్పారు. వారి స్థానంలో వాలంటీర్లను న్యాయ నిర్ణేతలుగా ఏర్పాటు చేయడం గమనార్హం అన్నారు. 350 సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్నారని, కానీ కడప జిల్లాలో సచివాలయంలో సరిపడా క్రీడా మైదానాలు లేవు అన్నారు. మరో వైపు గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే క్రీడా మైదానాలు అనేకం ఆక్రమణకు గురయ్యాయని తెలిపారు. ఆటలు అదించడానికి సరిపడా గ్రౌండ్‌లు లేవు అన్నారు.పే అండ్ ప్లే విధానంతో ఇప్పటికే స్టేడియాలను లీజుకు ప్రయివేట్ వారికి అప్పజెప్పారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనే క్రీడాకారులందరికీ క్రీడా సామగ్రిని, రవాణా ఛార్జీలు, దుస్తులు అంది ంచాలని పేర్కొన్నారు. సమావేశంలో నగర అధ్యక్షులు షేక్. షాకీర్ పాల్గొన్నారు.

'కెఒఆర్‌ఎం' విద్యార్థుల ప్రతిభ

కడప అర్బన్ : కెఒఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్‌లో అదే కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారని కరస్పాండెంట్ లికిత రెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన పల్లె టెక్నాలజీస్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారని పేర్కొన్నారు. ట్రైనింగ్, క్యాంపస్ (సి ఎస్ ఆర్) సెలక్షన్‌లో భాగంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో సాయి దినేష్, వెంకట ప్రతాప్, వై. వెంకట ప్రతాప్, కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, వసుమతి, మేరీ, స్వప్న ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో దినేష్ కుమార్ రెడ్డి, శ్రీ వందన, కీర్తి ప్రతిభ కనబరిచారని చెప్పారు. వీరికి ఏడాదికి రూ. 3.5 లక్షల వేతనం ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని క్యాంపస్ ఎంపికలు నిర్వహించి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్‌రెడ్డి మురళి, కెఒఆర్‌ఎం అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్

నిర్బంధం

ప్రజాదృష్టి

జిల్లాలో నిర్బంధం రాజ్యమేలుతోంది. ఫలితంగా ప్రజాస్వామ్యం పరిహాసం పాలవుతోందని చెప్పవచ్చు. అధికారంలోని వైసిపి సర్కారు ప్రత్యర్థులను మొదలుకుని ఉద్యమకారులను, చివరికి యూనియన్ నాయకుల అణిచివేత వరకు నిర్బందాన్ని ఆయుధంగా వాడుకుంటోంది. ఇటువంటి అప్రజాస్వామిక వైఖరి కారణంగా ప్రభుత్వం ప్రత్యర్థులను చూసి వణికుపోతోందనే సంకేతాలను ప్రతిపక్ష పార్టీలకు ఇస్తోందనే వాదన వినిపిస్తోంది. ప్రభుత్వ నిర్బంద వైఖరి కారణంగానే ప్రతిపక్ష పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బి.టెక్ రవిపై 10 నెలల కిందట ఎవరికీ తెలియకుండా రహస్యంగా నమోదు చేసిన కేసులో గత నెలలో అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచడం, రిమాండ్ ఖైదీగా తరలించడం, బెయిల్‌పై విడుదల కావడం చోద్యాన్ని తలపిస్తోంది. పులివెందుల రాజకీయానికి కొనసాగింపుగా ఇటీవలే ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేయడం, రిమాండ్‌కు తరలించడం, బెయిల్‌పై విడుదల కావడం వంటి ఘటనలతో కూడిన రాజకీయ నాటకాల్ని రక్తి కట్టిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాలో పర్యటించిన సమయాల్లో ఉద్యమకారులను అదుపులోకి తీసుకుని నిర్బంధించడం, పోలీస్‌స్టేషన్ల తరలించడం పరిపాటిగా మారింది. సొంత జిల్లాలో పర్యటన సమయాల్లోనూ ఉద్యమకారులను అరెస్టు చేయడ మేమిటో తెలియడం లేదనే విమర్శ వినిపిస్తోంది. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలపడం ప్రాథమిక హక్కుల్లో ఒకటిగా చెబుతున్న నేపథ్యంలో ప్రత్యర్థులను, ఉద్యమకారులను వేటాడడం, నిర్బంధించడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది. అధికారంలో ఎవరు ఉన్నా ప్రత్యర్థులను భయపెట్టడానికి నిర్బందాన్ని ఆయుధంగా ఎంచుకోవడం అనైతికం. ప్రభుత్వ నిర్బంధాల్ని ఎదుర్కొనడంలో భాగంగా టిడిపి నాయకత్వం కడప సెంట్రల్ జైలుకు ములాఖత్‌ల పేరిట తరుచుగా రావడం, అక్రమ కేసుల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారిని పరామర్శించడం, బెయిల్ లభించిన వారిని విడిపించుకుని పోవడం పరిపాటిగా మారింది. ప్రభుత్వం ఇటువంటి వైఖరిని విడనాడి, ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవ చ్చు. లేని పక్షంలో ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతున్న ప్రజా స్వామ్యంలో తరుచుగా అధికారం చేతులు మారుతున్న నేపథ్యంలో అధికారంలోకి వచ్చే పార్టీలు కక్షపూరిత వైఖరిని ప్రదర్శించే అవకాశం ఉంది. ఫలితంగా ప్రత్యర్థులుగా ఉన్న నాయకులు, కార్యకర్తలు తరచుగా జైళ్లకు వెళ్లాల్సి వస్తుందని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు విజ్ఞతను ప్రదర్శించాలి. రాజకీయ ప్రత్యర్థులు, ఉద్యమకారులు, నిరసనకారుల పట్ల నిర్బందాన్ని ప్రయోగించే ధోరణులకు తిలోదకాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. లేనిపక్షంలో ఇటువంటి నిరంకుశ విధానాలతో సమాజాన్ని నిర్బంధించాలనుకోవడం అవివేకమని గుర్తెరగాలి.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నదానం చేస్తున్న చల్లా రాజగోపాల్

నిరాశ్రయులకు అన్నదానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు పట్టణంలో నిరాశ్రయులు, పాదచారులు, ప్రయాణికుల ఆకలి తీర్చేందుకు సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకృష్ణాలయ యాదవ సేవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్నార్ థియేటర్ దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో తనకెంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో చల్లా మహేష్ యాదవ్, చల్లా రవిశంకర్ యాదవ్, మారబోయిన శ్రీనివాస యాదవ్, బిసి నేత రామచంద్రరాజు, శ్రీనివాసులు, సీతంపల్లి రమణ, జయచంద్ర, నల్లం రవిశంకర్, యేసునాథరెడ్డి, శివ, బోడెం ప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగా షాపులు పెట్టించడం శోచనీయం

ప్రజాశక్తి - వేంపల్లె

గంగమ్మ ఆలయాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

గండి క్షేత్రంలో గంగమ్మ గుడికి దారి లేకుండా అడ్డంగా షాపులు పెట్టించడం శోచనీయమని ఇడుపులపాయ టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి పోతిరెడ్డి శివ తెలిపారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గండి క్షేత్రంలో జరుగుతున్న అక్రమాలకు, అన్యాయాలకు ముగింపు లేదన్నారు. గండి క్షేత్రంలో రెండేళ్ల క్రితం దుకాణాలు నిర్మించుకునేందుకు దాదాపు రూ.50 వేలు డిపాజిట్లను చిరు వ్యాపారుల నుండి వసూలు చేశారన్నారు. మూడు నెలల క్రితం మళ్లీ దుకాణాలకు కొత్త వేలపాట నిర్వహించారన్నారు. దుకాణాలను దక్కించుకోలేని చిరు వ్యాపారుల రెండేళ్ల క్రితం డిపాజిట్ చేసిన డబ్బును అడిగితే ఇవ్వటలేదని వివరించారు. ఆ డబ్బు గండిక్షేత్రం అధికారుల వద్ద ఉందా లేక దేవుడి వద్ద ఉందో అర్థం కావడం లేదన్నారు. పార్కింగ్ దక్కించుకున్న దళారీ గండి క్షేత్రంలోని పార్కింగ్ స్థలంలో పెట్టిన వాహనాలకు రుసుం వసూలు చేయాలని, అలా కాకుండా వాహనాల కోసం కేటాయించిన స్థలాన్ని హోటళ్లకు బాడుగకు ఇచ్చి అధిక మొత్తంలో బాడుగలు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. గంగమ్మ ఆలయానికి పాపాఘ్ని నది కనబడకుండా పెట్టిన దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. గండి క్షేత్రంలో సిగరెట్టు విక్రయాలు చేస్తున్నారని, దాన్ని నియంత్రించాలని కోరారు. గండిలో జరుగుతున్న అక్రమాలపై ఇప్పటికే ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారని వివరించారు. గండిక్షేత్ర పవిత్రతను కాపాడేందుకు టిడిపి ప్రజలతో కలిసి పోరాటం చేస్తుందన్నారు. టిడిపి నాయకులు పిచి రెడ్యూరెడ్డి, భానుకిరణ్, రెడ్డయ్య, ఓబయ్య, లచ్చన్న, ఓబులు, కులాయప్ప, గంగు లయ్య పాల్గొన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - కొండాపురం

ప్రొద్దుటూరు భారధబాదుకు చెందిన సింగనమల లక్ష్మీకాంతమ్మ (53)అనే మహిళ మనస్తాపంతో శనివారం మండలంలోని గండికోట ప్రాజెక్టు వెనుక జలాల్లో దూకి ఆత్మహత్య చేసుకుంది. కొండాపురం పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. తన కుమారుడు మాట వినక పోవడం, ఆర్థిక కష్టాలతో ఉన్న కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో మన స్తాపం చెంది ఆమె పుట్టిళ్ళ తాపేటకి వెళుతున్నానని వచ్చిందని ఎస్ఐ యోగేంద్ర తెలిపారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - అట్లూరు

మండల పరిధిలోని కొండాపురపల్లి ప్రభుత్వ పాఠశాల గేటుకు గంపల ఎల్లయ్య (35) అనే వ్యక్తి ఉరివేసుకుని ఉండడం స్థానికంగా కలకలం రేపింది. శనివారం ఉదయం పాఠశాల గేటుకు వేలాడుతూ ఉండడం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ కె.సి. రాజు, సిఐ సుదర్శన ప్రసాద్ చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్య గంపల రమణమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు మృతునికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మాట్లాడుతున్న జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి

మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సభా మందిరంలో ఎంపిపి లక్ష్మి గాయత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం సరిగాలేదని ఎంపిటిసిలు సభ దృష్టికి తెచ్చారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి ప్రజాప్రతినిధులకు వివరించారు. పారిశుధ్యంపై మెగా క్యాంప్ ఏర్పాటు చేస్తామని ఎంపిడిఒ దివిజా తెలిపారు. చెత్త కుండీలు నిండి రోడ్డుపై చెత్త ఉంటోందని జడ్‌పిటిసి తెలిపారు. వేంపల్లె మండలంలో పాడా గ్రాంట్‌కు చెందిన రూ.50 కోట్లతో పనులు పూర్తయినట్లు పిఆర్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు తెలిపారు. పనుల బిల్లులు కోసం వెంటనే ఫైళ్లు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాలని జడ్‌పిటిసి పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. నందిపల్లెలో వీధిలైట్లు వేయడంతోపాటు వాటి నిర్వహణ ఎవరు చేపడతారని నందిపల్లె సర్పంచ్ సులోచనదేవి అధికారుల దృష్టికి తెచ్చారు. పంచాయతీకి నిధులు లేక పోవడంతో పనులు చేపట్టాలంటే ఇబ్బందులు ఉన్నట్లు సర్పంచ్ చెప్పారు. నందిపల్లె పంచాయతీ ఖాతాలో నిధులు పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సులోచన కోరారు. పాపాఘ్ని నదిలోకి వెళ్లడానికి తాపలు నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ఎంపిటిసి కటిక చంద్ర కోరారు. జడ్పీ నిధులతో తాపత నిర్మాణం చేపడతామని జడ్‌పిటిసి హామీ ఇచ్చారు. ప్రతిపాదనలు కూడా పంపాలని అధికారులను ఆదేశించారు. వేంపల్లె ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ చెప్పారు. ఆసుపత్రి నిధుల గురించి ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని ఎంపిటిసి పద్మా రాజ్‌కుమార్ కోరారు. మెరుగైన వైద్యం చేయాలని ఎంపిపి లక్ష్మిగాయత్రి కోరారు. ఉపాధి, హౌసింగ్, విద్యుత్, విద్య, పౌర సరఫరా, తాగునీరు, వ్యవసాయంపై చర్చించారు. సమావేశంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలు మణిగోపాల్‌రెడ్డి, రహంతుల్లా ఖాన్, బ్రహ్మయ్య, భారతి, హబీబుల్లా, శ్రీనువాసులు, శంకర్‌రెడ్డి, అసనయ్య, సర్పంచ్‌లు రామగంగిరెడ్డి, సులోచన, మునెయ్య, అయా శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అవినీతిలో అధికారుల హస్తం

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ఆయన బావమర్ది చేసే అవినీతిలో అధికారుల హస్తం ఉండడం వల్ల ప్రొద్దుటూరు అభివృద్ధి దండం చలేకున్నారని మాజీ ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కేవలం మూడు నెలల వ్యవధిలో ప్రొద్దుటూరులో పారిశుధ్యాన్ని చక్కదిద్దినట్లు తెలిపారు. అభివృద్ధి చేసి దానిని కప్పిపుచ్చుకునేందుకు గత పాలకులపై నిందలు వేయడం సమంజసం కాదని వరద పేర్కొన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో జరిగిన అవినీతి రాష్ట్రంలో మరెక్కడా జరగలేదన్నారు. డబ్బు మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేసే అన్ని పనులు బాగున్నావే అన్నారు. మళ్ళీ చేయడం, పేరుకు ఒక కాంట్రాక్టరును పెట్టి పనులన్నీ ఎమ్మెల్యే, ఆయన బావమర్ది చేయడంతో కౌన్సిలర్లకు వార్డు అభివృద్ధి నిధులు లేవన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకటకొండయ్య, నాయకులు ముంతసాల వెంకటేశ్వర్లు, టప్పా మహబూబ్‌బాషా, పల్లా శంకర్ నారాయణ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రధానం : పిసిసి

వేంపల్లె : ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రధానమని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటరు జాబితాను శనివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ముసాయిదా ఓటరు జాబితాలో తన ఓటు ఉందో లేదో అని ఓటర్ జాబితాలో తన పేరును తనిఖీ చేయాలని బిఎల్‌ఒ గంగిరెడ్డిని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. అనంతరం బాలుర పాఠశాలలో చేపట్టిన మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించారు. వసతులు, తాగునీటిపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసింహారెడ్డి, బద్రి, రాఘవయ్య, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, నామా వినయ్, సంజీవ్ పాల్గొన్నారు.

మైదానాలు లేకుండా పోటీలా? : డివైఎఫ్ఐ

జమ్మలమడుగు రూరల్ : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని డివైఎఫ్ఐగా స్వాగతిస్తున్నామని, అయితే క్రీడా మైదానాలు, కోచ్‌లు, పీఈటి పోస్టులు భర్తీ చేయకుండా,సమగ్ర సచారం ఇవ్వకుండా కేవలం ప్రచారం కోసం మాత్రమే అన్నట్లు ఉందని యూనియన్ పట్టణ అధ్యక్షులు తుడుం ఎల్లయ్య తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాటా్లడుతూ 2019 ఎన్నికల ముందు క్రీడాకారుల గురించి గొప్పలు చెప్పిన జగన్ అధికారంలోకి రాగానే ఇప్పటికీ 80శాతం మంది క్రీడాకారులకు వైయస్సార్ ప్రోత్సాహక బహుమతులను అందించలేదని ఆరోపించారు. క్రీడలకు ప్రతి బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని, పే అండ్ ప్లే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనే యువకులతో కలిసి ఉద్యమించవలసి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ నాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

వేంపల్లె : వేంపల్లెలో రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శనివారం టిడిపి నాయకులతో కలిసి ఆయన అధ్వానంగా ఉన్న పులివెందుల రోడ్డును పరిశీలించారు. డ్రయినేజీ పనులు ప్రణాళికబద్ధంగా చేయకపోవడంతో కాలువల్లో ఉన్న మురికి నీరు అంతా రోడ్లపైకి వస్తోందన్నారు. సిఎం నియోజకవర్గంలోనే రోడ్ల పరిస్థితి ఇంత ఘోరంగా ఉంటే ఎలా అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మహమ్మద్ ఇనాయతుల్లా, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, మాజీ ఆర్మీ అధికారి రెడ్డయ్య, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, గోగుల మారుతి పాల్గొన్నారు.

మే ఐ హెల్ప్ యు ఆధ్వర్యంలో అంత్యక్రియలు

జమ్మలమడుగు : మండలంలోని చిడిపిరాలదిన్నె గ్రామానికి చెందిన లక్కిరెడ్డి రోషమ్మ(90) అనే మహిళ అనారోగ్యంతో చనిపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరె లక్ష్మణ్‌రావు స్పందించారు. ఆయన సంప్రదాయబద్ధంగా శనివారం ఉదయం హిందూ శ్మశాన వాటికలో అంతిమ సంస్కరణలు నిర్వహించారు. చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు, భార్గవ్ సాయి (ట్రెజరర్), శీకాంత్, కె.సుమన్ బాబు, సుబహన్, శ్రీరామ్, అహమద్ హుస్సేన్‌కు పలువురు ధన్యవాదాలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

జమ్మలమడుగు : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసమే ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని కొన్ని ప్రభుత్వ కళాశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రఘురాముడు, హుస్సేన్ మియా, ఇమామ్, రాజేష్, నాయక్, నరేంద్ర పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే టిడిపి లక్ష్యం : భూపేష్

జమ్మలమడుగు రూరల్ : గ్రామాభివృద్ధే తమ ముందున్న లక్ష్యమని టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. మండలంలోని మోరగుడి గ్రామంలో శనివారం జ్యోతుల మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం గ్రామోత్సవం నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రతి ఏడాది ఇలా నిర్వహించడం వల్ల ప్రజలు రాజ కీయాలకతీతంగా స్నేహపూర్వకంగా మెలిగే అవకాశం ఉంటుం దన్నారు. కార్యక్రమంలో విశ్వనాథ్‌రెడ్డి సుధీర్ కుమార్‌రెడ్డి, దేవగుడి కుటుంబ అభిమానులు సుబ్బరాజా, ధనుంజయ, పుల్ల య్య, కల్లె గురుశంకర్, నరసింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

చాపాడు : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి, తద్వారా అన్యాయం జరిగినప్పుడు న్యాయం పొందాలని మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి ఖాజా మైనుద్దీన్ తెలిపారు. మండల న్యాయ సేవ సమితి ఆధ్వర్యంలో సిబిఐటి కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ నుంచి ప్రతి ఒక్కరికీ చట్టాలు న్నాయన్నారు. తహశీల్దార్ యామిని, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఎస్ఐ మైనుద్దీన్, మైదుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, ప్యానల్ అడ్వకేట్ ఎన్. శ్రీనివాసులు, శివరామకృష్ణ, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుడికి ఆర్థిక సాయం చేస్తున్న హృషికేశవరెడ్డి

బాలుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు పట్టణంలోని 8వ వార్డు శబరికాలనీలోని వనం గిరి అనే పదేళ్ల బాలుడికి కుష్టు వ్యాధి, చర్మ వ్యాధితో బాధపడుతూ.. పెన్షన్ కోసం దరఖాస్తు చేయగా రిజెక్ట్ అయింది. విషయం తెలుసుకున్న వైసిపి సీనియర్ నాయకులు వల్లంబాయి హృషికేశవరెడ్డి బాలుడి ఇంటి వద్దకువెళ్లి పరామర్శించి రూ.3000 నగదు ఇచ్చారు. పింఛన్ వచ్చే వరకు ప్రతి నెల రూ.3000 ఇస్తానని బాలుడి తల్లిదండ్రులకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు హృషికేశవరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీరాముల చిన్ననాగన్న, వాలంటీర్ కె.చిన్నికృష్ణ పాల్గొన్నారు.

నేడు ఉపకరణాలు పంపిణీ

చాపాడు : మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని 839 మంది విభిన్నప్రతిభావంతులకు ఆదివారం ఉపకరణాలను పంపిణీ చేస్తున్నట్లు ఎంపిపి టి.లక్ష్మమయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. సంబంధిత అన్ని మండలాల పరిధిలోని వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

తెలంగాణలో కాంగ్రెస్‌దే విజయం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్ అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద ఆంజనేయస్వామి గుడిలో పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు తిరుపాల్‌రెడ్డి, సింహాద్రిపురం మండల నాయకుడు శివ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. తమ గురువులాంటి వారు తులసిరెడ్డి కూడా కొంతకాలంగా కర్ణాటక తర్వాత తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని పదేపదే చెప్పిన మాటలు ఆదివారం రుజువు చేయనున్నాయన్నారు. ఆ తర్వాత వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

నేడు ఉర్దూ కవి సమ్మేళనం

ప్రజాశక్తి- కడప అర్బన్: అబ్దుల్ మజీద్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు కడప ఐటిఐ దగ్గర ఉన్న ఇక్బాల్ రైస్ మిల్లు సమీపంలో ఉన్న మగ్బుల్ మంజిల్‌లో ఉర్దూ కవి సమ్మేళనం, ఉత్తమ ఉర్దూ కవులకు సన్మాన కార్యక్రమంలో ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి మగ్బుల్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. సభ అధ్యక్షుడు అల్తాఫ్ హుసేన్(ముంబయి) ముఖ్య అతిథులుగా నజీర్ అహ్మద్ వైస్ ప్రెసిడెంట్ స్టేట్ కాంగ్రెస్ పార్టీ, నూర్ మహ్మద్(హైదరాబాద్) వ్యాఖ్యతగా అంజుమన్ తరఫీ ఉర్దూ జిల్లా శాఖ అధ్యక్షులు సత్తార్ ఫైజీ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్న ఉర్దూ ఉత్తమ కవులు డాక్టర్ సత్తార్ సాహిర్, గౌస్ ఖాన్ అరిఫ్, సత్తార్ ఫైజిలను ఉర్దూ కవి సమ్మేళనం సన్మానిస్తున్నామన్నారు.

అన్ని సౌకర్యాలు కల్పించాం

- పాడా ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వ్యవసాయ కళాశాలకు అవసరమైన సదుపాయాలు ప్రభుత్వ సహకారంతో కల్పించామని, ఇంకా అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పాడా ప్రత్యేకాధికారి అనిల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఏపీ కార్ల్‌లో ఇటీవల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన వ్యవసాయ కళాశాలను శనివారం ఆయన కార్ల్ సీఈవో రమణారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. కళాశాలలో చక్కటి తరగతి గదులు, అన్ని వసతులతో కూడిన హాస్టల్, సౌకర్యవంతమైన ల్యాబ్‌లు తక్కువ సమయంలోనే అందుబాటులోకి తీసుకురావడం గొప్ప విష యమన్నారు. అనంతరం ఒఎస్‌డి, ఏపీ కార్ల్ సీఈవో రమణారెడ్డిని వ్యవసాయ కళాశాల సిబ్బంది, విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ సుధాకర్ః, జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవిఎస్ నాయుడు, ఫుడ్ సైన్స్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ సర్దార్‌బేగ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో జగన్ ప్రభుత్వం ఆదర్శం

ప్రజాశక్తి - ఖాజీపేట

సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శనీయమని, రానున్న ఎన్నికల్లో కూడా ఆయననే ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎపిఐసిసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఎంపిపి అబూబాకర్ సిద్దిక్ అన్నారు. చెన్నముక్కపల్లిలో శనివారం ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వైసిపి జెండా ఎగురవేసి, పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు పంచి పెట్టారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసిపి అధికారంలోకి వచ్చేందుకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామ సచి వాలయ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, నాయకులు గురివిరెడ్డి, రంగారెడ్డి ఓబుల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE ADDL SENIOR CIVIL JUDGE, KADAPA
I.P.No. 44/ 2023

Vadlaputi Siva Prasad S/o Subramanyam, Hindu, aged about 62 years, Business, resident of D.No. 42-551-3, NGO Colony, Kadapa City and District. **...Petitioner**

Vs

1. Makam Anand S/ o late Gopala Krishna, Hindu, aged about 57 years, Business,
2. Makam Prabavathi W/o Anand, Hindu, aged about 53 years, Housewife Both are residents of D.No. 42-548, NGO Colony, Kadapa City and District. **...Respondents**

GENERAL NOTICE

The above Insolvency Petition is filed by the petitioner against the respondents, declaring them as Insolvents. The above I.P. is posted on 20.12.2023, If any body is having objection, in this regard they may appear before the above Court on 20.12.2023 at 10.30 A.M. and raise objections, otherwise orders will be passed by the Hon'ble Court according to law.

//By Order of the Court//

M. SAI NIRANJAN BABU
M. SAI VAMSI KRISHNA
Advocates,
KADAPA.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KADAPA
I.A.No. 494 of 2022 in
O.S.No.65 of 2022.

Between
Karnati Sri Dattatreya Reddy, Son of K. Sivarami Reddy, aged about 36 years, Hindu, Soft-ware, resident of D.No.1/2361, A.P.H.B Colony, Kadapa City and District. **...Petitioner/Plaintiff**

And

3. Yerraguntla Obul Reddy, Son of late Y. Rama Subba Reddy, aged about 32 years, Hindu, Business, resident of Mohan Residency, Plot No. 409, ITI Circle, Beside State Bank of India, Kadapa City and District.
4. Yerraguntla Srikanth Reddy, Son of late Y. Rama Subba Reddy, aged about 29 years, Hindu, Soft-ware, resident of D.No. 445/197-11, Balaji Nagar, Kadapa City and District.

...Respondent/Proposed Defendant Nos. 3 and 4

ప్రతివాదులకు నోటీసు రెస్పాండెంట్స్ 3-4

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదుల 3, 4 హాజరు నిమిత్తము తేదీ. 05-01-2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడున తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఆర్. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప. సెల్ : 9866873193.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: KADAPA
I.P. No. 61/ 2023

Between:
Bollavula Venkata Subbaiah, S/o Bollavula Ramaiah, aged about 38 years, now working as coolie, previously doing Sheep business, Residing at Door No 1-94, Sarvarajupeta-2 village, Tangedupalli Post, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district-516329. (Aadhaar No. 659538292499). **...Petitioner**

Vs

1. Malakani Ganga Raju, S/o. Malakani Ganganna, Residing at Basi reddi Palli Village, Veerapanayani palli Mandal, Y.S.R.Kadapa district.
2. Yerragorla Marenna, S/o. Yerragorla Yerranna, Residing at Dandupalle Village, Yerraguntla Mandal, Y.S.R.Kadapa district-.
3. Yerragorla Gangadhar, S/o. Yerragorla Yerranna, Residing at Dandupalle Village, Yerraguntla Mandal, Y.S.R.Kadapa district.
4. Avvula Mallikarjuna, S/o. Avvula Nagaiah, Residing at Urutur Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
5. Gandi Gangaiah, S/o. Gandi Ganganna, Residing at Adavi Cherlopally Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
6. Gandi Ramakrishna, S/o. Gandi Ganganna, Residing at Adavi Cherlopally Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
7. Nallamekala Ganganna, S/o. Nallamekala Ankaiah, Residing at Sarvarajupeta-2 Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
8. Malakani Anjaneyulu, S/o. Malakani Ganganna, Residing at Basi reddy palli Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
9. Chellu Gopal, S/o. Chellu Muniswami, Residing at Madirepalli Village, Duvvuru Mandal, Y.S.R.Kadapa district.
10. Naruboina Ganganna, S/o. Naruboina Lakshumaiah, Residing at Kondreddy Palli Village Vemula Mandal, Y.S.R.Kadapa district.
11. Vaddarapu Obaiah, S/o. Vaddarapu Chinna Verabhadrudu, Residing at Kovvuru Village, Thondur Mandal, Y.S.R.Kadapa district.
12. Naruboina Chandra Obulu, S/o. Naruboina Ramaiah, Residing at Kondreddy Palli Village Vemula Mandal, Y.S.R.Kadapa district.
13. Nallamekala Ramanjaneyulu, S/o. Nallamekala Ganganna, Residing at Sarvarajupeta-2 Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
14. Veeraboina Prathap, S/o. Veeraboina Yerra Nagaiah, Residing at Gangana palli Village, Thondur Mandal, Y.S.R.Kadapa district.
15. Tellajarla Veeraswamulu, S/o. Tellajarla Sanjeeva, Residing at Pothalapalli village, Thondur Mandal, Y.S.R.Kadapa district.
16. Bathala Balaiah, S/o. Bathala Subbaiah, Residing at Sarvarajupeta-2 Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
17. Bathala Subbarayudu, S/o.Bathala Subbanna, Residing at Sarvarajupeta-2 Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
18. Nimmakayala Sreenadha reddy, S/o. Nimmakayala Sri Rami Reddy, Residing at Yerraguntla Village and Mandal, Y.S.R.Kadapa district.
19. Ogiboina Ramanjaneyulu, S/o. Ogiboina Krishnaiah, Residing at Nare Palli Village, Vemula Mandal, Y.S.R.Kadapa district.
20. Nallamekala Venkata Ramulu, S/o. Nallamekala Ankaiah, Residing at Sarvarajupeta-2 Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
21. Kandula Venkata Reddy, S/o. Kandula Venkata Reddy, Residing at Moillacheruvu Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
22. Dasthagiri Jewelries, S/o. Mahaboob Basha, R/o Dastagri and Brother Jewelllary works, DAK Complex, Main Bazar, Ammavarishala, Proddatur town and Mandal, Y.S.R.Kadapa district.
23. Pulirapu Hari Prasad, S/o.Pulirapu Veeraiah, Residing at S.Cherlopally Village, Thondur Mandal, Y.S.R.Kadapa district.
24. Pujala Subbarayudu, S/o. Subbarayudu, Residing at Marellamadaka Village, Chakrayapeta Mandal, Y.S.R.Kadapa district.
25. Botla Nagaraju, S/o. Botla Subbarayudu, Residing at Sarvarajupeta-2 Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
26. Neelapala Nadipi Gurrappa, S/o. Neelapala Munneiah, Rajupalem Village, Kamalapuram Mandal, Y.S.R.Kadapa district.
27. Chappidi Neelakanta Reddy, S/o.Chapidi Peddasireddy, Sarvarajupeta Village, Yerraguntla Mandal, Y.S.R.Kadapa district.
28. Nandyala Venkata Subbaiah, S/o. Venkataiah, Residing at Rajupalem Village, Kamalapuram Mandal, Y.S.R.Kadapa district.
29. Gummireddy Chandra Sekhar Reddy, S/o. Gummireddy Sankar Reddy, Residing at Sarvarajupeta Village, Yerraguntla Mandal, Y.S.R.Kadapa district.
30. Botla Venkata Subbaiah, S/o. Botla Lankanna, Residing at Sarvarajupeta-2 Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
31. Dasari Bandeiah, S/o. Dasari Bandeiah, Residing at Venkatapuram Village, Vallur Mandal, Y.S.R.Kadapa district.
32. Rami Reddy Sudhakar Reddy, S/o. Rami Reddy Bala Gangi reddy, Kommaddi Village and Post Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
33. Nallamekala Harendra, S/o. Nallamekala Venkatramulu, Residing at Sarvarajupeta-2 Village, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
34. Nimmakayala Navya Deepak. S/o. Nimmakayala Sivanandha Reddy Kommaddi Village and Post Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
35. Gorla Gangamma, W/o. Gorla Gangaiah, Payasam Palli Village, and Post, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.
36. Chittiboina Sreenivasulu, S/o. Chittiboina Venkataiah, Basireddy palli Village, Kommaddi Post, Veerapanayani Palli Mandal, Y.S.R.Kadapa district.

...Respondents

GENERAL PUBLIC NOTICE TO THE RESPONDENTS 1 to 36.

The above named petitioner filed the above I.P. praying the Hon'ble court to declare him as an indigent person and also for other reliefs. If either respondents or any persons are having objections appear before the above named court on 13.12.2023 either in person or through your authorized counsel, Failing which the matter will be decided as ex-parte.

//By Order of the Court//

D. RAMANJANEYULU,
Advocate for Petitioner,
KADAPA.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, SIDHOUT
O.S.No. 117/2022

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Vontimitta Branch, Vontimitta, Kadapa District. **...Plaintiff**

Vs

1. Indla Nanda Gopal, S/o. I.Chinna Narasimhulu, Hindu, aged about 45 years, Agriculture & Business, residing at D.No.6/1A, Pedda Kothapalli Village, Vontimitta Mandal, Kadapa District.
2. Modugula Krishnaiah, S/o. M.Gopaiah, Hindu, aged about 36 years, Agriculture & Business, residing at D.No.6/12, Pedda Kothapalli Village, Vontimitta Mandal, Kadapa District.

...Defendants

NOTICE TO DEFENDANTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 05-12-2023 at 10.30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//

B.SYAM SUNDER,
Advocate For Plaintiff, KADAPA.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, SIDHOUT
O.S.No. 124/2022

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Vontimitta Branch, Vontimitta, Kadapa District. **...Plaintiff**

Vs

1. Katta Venkateswarlu, S/o.K. Ramaiah, Hindu, aged about 60 years, Milk Business, residing at D.No.6/1, Pedda Kothapalli Village, Vontimitta Mandal, Kadapa District.
2. Guvvala Naga Praveen Kumar, S/o. G.Nagarjuna Reddy, Hindu, aged about 45 years, Agriculture & Business, residing at D.No.1/222, Darjipalli Road, Vontimitta Village & Mandal, Kadapa District. **...Defendants**

NOTICE TO DEFENDANTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 05-12-2023 at 10.30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//

B.SYAM SUNDER,
Advocate For Plaintiff, KADAPA.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, SIDHOUT
O.S.No. 112/2022

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Vontimitta Branch, Vontimitta, Kadapa District. **...Plaintiff**

Vs

1. Katta Aruna, W/o K.Venkateswarlu, Hindu, aged about 55 years, Agriculture & Business, Residing at P.Kothapalli Village, Vontimitta Mandal, Kadapa District.
2. Bommisetty Jaya Prakash Narayana, S/o B.Narasimhulu, Hindu, aged about 49 years, Agriculture & Business, residing at D.No.1/56, Sri Krishna Street, Kondamachupalli Village, Vontimitta Mandal, Kadapa District. **...Defendants**

NOTICE TO DEFENDANT No.1

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant No.1 to appear on 05-12-2023 at 10.30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//

B.SYAM SUNDER,
Advocate For Plaintiff, KADAPA.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
O.S.No. 229/2022

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Kamalapuram Branch, Kamalapuram, Kadapa District. **...Plaintiff**

Vs

1. Pullaiahgari Sivashankar Reddy, S/o.P.Siva Reddy, Hindu, aged about 54 years, Agriculture & Business, residing at Gollapalli Village, Kamalapuram Mandal, Kadapa District.
Pullavula Subbarayudu, S/o. P.Ganganna, Hindu, aged about 65 years, Agriculture & Business, residing at D.No.15/377, Cross Roads, K.Appayapalli Post, Kamalapuram, Kadapa District.

...Defendants

NOTICE TO DEFENDANT No.1

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant No.1 to appear on 15-12-2023 at 10.30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//

B.SYAM SUNDER,
Advocate For Plaintiff, KADAPA.